గంగోత్రి పెదకాకాని వారి

# గమనం



రచన : విద్యాధర్ మునిపల్లె

దర్శకత్వం : నాయుడు గోపి





గమనం నాటికలోని ఓ దృశ్యం



# గమనం

(సాంఘిక నాటిక)

**రచన :**

విద్యాధర్ మునిపల్లె

డోర్.నెం. బి**1/72,**

**2**వ లైను, పాతపట్టాభిపురం,

గుంటూరు – **522006**

**8522990888**

"గంగోత్రి, పెదకాకాని" వారి

# గమనం

(సాంఘిక నాటిక)

రచన : విద్యాధర్ మునిపల్లె

దర్శకత్వం : నాయుడు గోపి

## కథాసంగ్రహం

----------

తల్లిదండ్రుల ఆస్తులను మాత్రమే కాక వారి ఆశయాలను కూడా అందిపుచ్చుకున్న వారే నిజమైన వారసులని వివరిస్తూ సాగుతుంది ఈ నాటిక.

విభిన్న మనస్థత్వాల సమాహారమే వ్యక్తి జీవితం.

తరాలు మారుతున్నప్పు తప్పవు అంతరాలు.

ఆత్మ బంధువులై కడదాకా తోడు వచ్చేవే సుఖదుఃఖాలు.

అనునిత్యం చిరునవ్వుతో పలకరించేవే కష్ట,నష్టాలు.

వీటన్నింటి కలబోతే జీవి జీవన "గమనం".

ఆ జీవన గమనంలోని ఓ విభిన్నకోణమే ఈ నాటిక "గమనం"

# రైటర్ బయోడైటా



పేరు : విద్యాధర్ మునిపల్లె
తండ్రిపేరు : సూర్యనారాయణ
తల్లిపేరు : పద్మ
భార్య : యమున శ్రీదేవి
కుమార్తె : బిందుశ్రీ నాగమంజీర
కుమారుడు : సాయి రాఘవేంద్ర
పుట్టినతేదీ : **04.07.1981**
ఊరు : గుంటూరు
అడ్రసు : డోర్.నెం. బి**1/72, 2**వలైను, పాతపట్టాభిపురం
గుంటూరు – **522006** సెల్: **85229 90888.**

నాటకరంగ ప్రవేశం : మైత్రి (బాలల నాటికతో)
నాటక రంగ తొలిగురువు : మతుకుమల్లి పార్ధసారధిరావు (మైత్రి నాటిక రచయిత, దర్శకుడు)

బాలనటునిగా : మైత్రి (బాలల నాటిక)లో చర్మకారుని పాత్ర.
ఖబడ్దార్ (బాలల నాటిక)లో కథానాయకుని పాత్ర.
పాదుకాపట్టాభిషేకం (బాలలపద్యనాటకం) దశరథుడు పాత్ర.
సమైఖ్యభారతి (సాంఘిక నాటిక) రాజకీయనాయకుని పాత్ర

నటునిగా : వరవిక్రయం (సాంఘిక పద్య నాటకం)లో సింగరాజు బసవరాజు పాత్ర.
ఆశల“పల్లె”కి.. లో ప్రతినాయకునిపాత్ర.
ఎంకిపెళ్ళి, ఆపరేషన్‌లలో కథానాయకుని పాత్రలు.

నాటక రచన : **2011** లో పెన్‌కౌంటర్ (సాంఘిక నాటిక) మనసమైఖ్యత (కరీంనగర్).
**2012** లో గమనం (సాంఘిక నాటిక) గంగోత్రి (పెదకాకాని).
**2012** లో శ్రీగురురాఘవేంద్రచరితం (పద్యనాటకం) గంగోత్రి (పెదకాకాని)

ఇతర రచనలు : **1993**లో నా తొలిరచన “కూకూమని కోయిల” కవిత ఆంధ్రజ్యోతిలో..
‘ఆనందబాల’ మాసపత్రికలో “బడిబాట”, “నిజంచెప్పనా అబద్ధంచెప్పనా” కథలు.
‘ప్రజాస్పందన’ వారపత్రికలో “అరుణ”, “మహారచయిత మహాప్రస్థానం” కథలు.
‘శ్రామికమార్గం’ వారపత్రికలో “ అవిభాజ్యమా.. అనివార్యమా..” (ప్రత్యేక తెలంగాణా అంశం ఇతివృత్తంగా) ప్రచురింపబడిన వ్యాసాలతో గుర్తింపు.

## 1.వ సీన్

వేదికపై ఓ మధ్యతరగతి ఇల్లు. హాలు వాతావరణం. గోడకి ఒక ప్రక్కన ఉంచిన టేబుల్‌మీద షీల్డులు తుడుస్తుంటాడు విశ్వం మాస్టారు. టేబుల్‌మీద తన కూతురు ఫోటోను చూసి మురిసిపోతుంటాడు.

విజయ : ఏమండోయ్..! మిమ్మల్నే..! (అంటూ వేదిక మీదకు వస్తుంది) అబ్బబ్బబ్బ పిలిచినా పలకనంతగా ఏం చేస్తున్నారు?

విశ్వం : ఏంటే నీగోల?

విజయ : నాది గోలలాగే వుంటుంది. ఇంతకేం చేస్తున్నారని.?

విశ్వం : కనబడ్డంలే! నా చిట్టితల్లి సాధించిన మెడల్స్‌కి దుమ్ముపడితే క్లీన్ చేస్తున్నానోయ్.!

విజయ : ఆడపిల్లదానిపని అది చేసుకోవద్దూ.!

విజయ : చదువుకుంది కదే.! అది చదివిన చదువు నలుగురికీ ఉపయోగపడాలిగా.!

విజయ : చదువుకున్న పిల్లయితే ఏంటంట గొప్ప. మొగుడితో కాపురం చెయ్యదా.! ఇంత వండి పెట్టదా.!

విశ్వం : వంటచెయ్యాల్సిన అవసరం దానికేంటే.! అది మహారాణి.! దానికి తగ్గ ఏ రాకుమారుడో వస్తాడు.! గుర్రంమీద.!

విజయ : మా నాన్నకూడా మా అమ్మతో ఇలాగే అనేవాడు. ఏమైంది? నన్ను చూట్టానికి రిక్షాలో మీరొచ్చారు.

విశ్వం : నామాలు పెట్టుకున్న ప్రతీ కోతి ఆంజనేయస్వామినే అనుకుంటే ఎలా? మీనాన్న చాదస్తం కాకపోతే.!

విజయ : మా నాన్నది చాదస్తం అంటారేంటి?

విశ్వం : లేకపోతే ఏంటే? డాక్టర్ చదివిన నా కూతురెక్కడ? ఐదో క్లాసు చదివిన నువ్వెక్కడ.? రాకుమారుడంట.. రాకుమారుడు. బడిపంతులొచ్చాడు అదే గొప్ప... నా కూతురుతో నీకు పోలికా...?

విజయ : మీకు గాంగా కూతురుందని.!

విశ్వం : కొడుకుని కూడా కన్నాంగా.!

విజయ : వాడంటేనే మీకు పడదు.!

విశ్వం : గొప్ప ప్రయోజకుడు కదా.! (వెటకారంగా) నా కూతురు నామాటెప్పుడూ జవదాటదు. అదే నీ కొడుకో..!

విఠల్ : (లోపలినుంచి) అమ్మా కాఫీ.!

విశ్వం : లేచింది అడ్డగాడిద.!

విజయ : స్టౌమీద కాఫీ పెట్టి మీతో మాట్లాడుతూ మర్చిపొయ్యా.!

విశ్వం : వెళ్ళు..! మిట్టమధ్యాహ్నం నిద్రలేచి కాఫీ అడుగుతున్న జాతిరత్నాన్ని కన్నందుకూ..(ఏదో చెప్తాదన్నట్లు అక్కడే నిలబడి చూస్తుంటుంది) ఏంటలా చూస్తున్నావ్..! తిడితే వినే ఓపిక మీ అమ్మా కొడుకులకు వుందేమో.! తిట్టే ఓపిక నాకు లేదు.! వెళ్ళి పనిచూసుకో.!

విఠల్ : అమ్మా కాఫీనే..! (లోపలినుండే..)

విశ్వం : ఓండ్రుపెడుతున్నాడే.! (కొడుకుని చూపిస్తూ)

విజయ : నా కొడుకేం గాడిదకాదు.. ఏమన్నంటే వాడిమీద పడతారు.

(వంటగదిలోకెళుతుంది. విశ్వంకూడా ఆ గదిదాకా వెళ్ళి)

విశ్వం : నాకదే పనే.! ఎద్దంత ఎదిగి ఎందుకూ పనికిరాని కొడుకుని చూసుకొని బాధపడేకన్నా, అత్తింట్లో కూడా కన్నవారికి గౌరవం తెచ్చే కూతుర్ని చూసుకొని గర్వపడమన్నారు.!

విజయ : మీరలాగే గర్వపడండి (లోపలినుండే)

విశ్వం : నువ్వు చెప్పక్కర్లే.! నీ కొడుకులాగా.. అది చవట కాదు.. డాక్టర్ మహాలక్ష్మి..! ఎంబిబిఎస్., యూనివర్సిటీ ఫస్ట్, గోల్డ్‌మెడలిస్ట్.. ఈ రోజో రేపో అమెరికా వెళుతుంది. ఎంఎస్ కూడా పూర్తి చేసుకొస్తుంది. మరి నీకొడుకో.. బొటాబొటి మార్కులతో ముక్కాడు ఎం.కాం.,! ఉద్యోగం దొరుకుతుందన్న ఆశకూడా లేదు.

విఠల్ : అమ్మా.! అరచి అరచి గొంతెండి పోతోందే.! (లోపలినుండే)

విశ్వం : త్వరగా వెళ్ళు. గొంతెండి.! పోయినా పోతాడు.!

విజయ : కొడుకును పట్టుకొని ఏంటా మాటలు.! (కాఫీ గ్లాసుతో కొడుకు గదిలోకి వెళుతుంది)

విశ్వం : భూమ్మీద తిండిగింజలు ముక్కిపోతాయని కాబోలు భగవంతుడు ఇలాంటి కొడుకుల్ని పుట్టిస్తుంటాడు. (అని తనలో తాను గొణుక్కుంటాడు)

విఠల్ : (లుంగీమీదే కాఫీ తాగుతూ గదిలోంచి బయటికొస్తాడు.. తండ్రిని చూస్తూనే.. వెనుకగా వస్తున్న తల్లితో..) ఏంటమ్మా.! కాఫీ ఇలా ఉన్నాయ్.!

విజయ : అదీ..! మీ నాన్నగారితో మాట్లాడుతూ.. స్టౌమీద కాఫీ పెట్టి మర్చిపొయ్యారా.! అందుకే..

విఠల్ : పొద్దున్నే మొదలెట్టుంటాడు కాకిగోల.!

విశ్వం : (వెటకారంగా) పొద్దున్నే.! ఏమేవ్.. పొద్దునే అట.! (గడియారం వైపు చూస్తూ..) విఠల్ గారికి మిట్టమధ్యాహ్నం పన్నెండున్నరైతేనే తెల్లవారుతుందని గుర్తులేదే.! అందుకే అందరూ అనుకునే పొద్దునే ఐదు గంటలకి లేచి పాలపేకట్లు, న్యూస్ పేపర్లు తీసుకొచ్చా.! వాకింగ్‌కి వెళ్ళి కూరలు పట్టుకొచ్చా.! నేను నిద్రలేచినప్పుడు సూర్యుడు తూర్పునుంచి వస్తుంటే తెల్లారిందనుకున్నా.! కాదే..! సూర్యుడు మన నడినెత్తిమీదున్నప్పుడే నీ

సుపుత్రుడికి ఉదయిస్తాడు..! (విఠల్ ఏదో మాట్లాడబోతాడు. విజయ అతన్ని వారిస్తుంది.)

విశ్వం : ఒక టైం పంక్చువాలిటీ లేదు. అడ్డగాడిదలా ఊరంతా తిరగటం..ఏ కోడికూసే టైంకో ఇంటికి రావటం. ఇది అయ్యగారికి దినచర్య..! దిక్కుమాలిన స్నేహాలు..! (విఠల్ కాఫీ గ్లాసు విజయ చేతిలో పెడతాడు.)

విజయ : అదేంటిరా సగం కాఫీ ఇందులోనే వుంచేశావ్..! (విఠల్ కాలుమీద కాలేసుకొని పేపర్ చూస్తుంటాడు.)

విఠల్ : ఆయన మాటల్లాగే కాఫీ కూడా దరిద్రంగా ఉన్నాయి. (విశ్వం ఆవేశంతో ఏదో అనబోతాడు. విజయ సైగలతోనే భర్తను ఆపుతుంది) నువ్వెళ్ళి వేణ్ణీళ్ళుపెట్టు.. స్నానం చేయాలి.!

విశ్వం : మనిషన్నవాడెవ్వడూ మిట్టమధ్యాహ్నాలు వేన్నీళ్ళుపోసుకోడు. పైగా ఎండాకాలం. చెప్పు నీ కొడుక్కి.

విఠల్ : ఆయన దృష్టిలో నేను మనిషిని కాను.! గాడిదని కదా.! చెప్పాయనకి.!

విజయ : కాగేవున్నాయిరా..! ( అంటూ వంటగదిలోకి వెళుతుంది.)

విశ్వం : గ్యాస్ సిలెండర్ల కోటా సగానికి కోసింది గవర్నమెంటు. కోటాదాటితే రేట్లు తట్టుకోటం నావల్లకాదు.

విఠల్ : నాలాంటి అడ్డగాడిదలతో చెప్పినా ఒకటే గవర్నమెంటుకి చెప్పినా ఒకటే.!
(అంటూ వేణ్ణీళ్ళ గిన్నె పట్టుకొని విఠల్ గదిలోకి వెళుతుంది.)

విశ్వం : అంటే.!

విఠల్ : విని ఊరుకుంటాం.!

విశ్వం : వీటికేం తక్కువలేదు.!

విజయ : నీళ్ళుతోడారా.! (విఠల్ పేపర్ కిందపడేసి తనగదిలోకి వెళతాడు. విశ్వం వంగి తియ్యబోతాడు. విజయ భర్తని ఆగమని తనే తీసి సర్దుతుంది.)

విశ్వం : ఓరి భగవంతుడా.! కొడుకు పుట్టాడని అందరి తండ్రుల్లానే ఆనందించాను.. పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జనియించినపుడు పుట్టదు, జనులా పుత్రుని కనుగొని పొగడగ, పుత్రోత్సాహము నాడు పొందుతారని ఎందుకన్నారో ఇప్పుడర్థమైంది.

విజయ : (లోపలినుండి వస్తూ) ఏమని?

విశ్వం : కన్నది కొడుకుని కాదని.

విజయ : అంటే.?

విశ్వం : ఏళ్ళొచ్చినా తండ్రి పెన్షన్‌మీద, చెల్లి సంపాదనమీదా ఆధారపడి బతుకుతున్న బడుద్దాయని.!

విజయ : ఇంకోసారి వాణ్ణంటే ఊరుకోను.

విశ్వం : ఏం చేస్తావే.! విడాకులిస్తావా? పెళ్ళయిన దగ్గర్నుండి ఇలాంటివి వింటూనే ఉన్నా.! ఇచ్చిందెప్పుడూ!

విజయ : అంటే మీ ఉద్దేశం.

విశ్వం : విజయా.! ఈ వయసులో నువ్వు అలగటం, నేను నిన్ను సాగదియ్యటం అట్టే బాగోదులే.!

విరల్ : అమ్మా టవల్.! (లోపలినుంచి)

విజయ : ఆ తలుపు మీద వేశానురా.!

విరల్ : ఆ ఉందిలే.! (లోపలినుంచి)

విశ్వం : అతిగా సేవిస్తే అమృతం కూడా విషమౌతుందన్నట్లు, నీ అతిగారాబం వాడ్ని ఎందుకూ పనికిరానివాడిగా చేస్తోంది. నా మాటవినేస్థాయి ఎప్పుడో దాటిపొయ్యాడు. నీమాటన్నా వింటాడనే ఆశ. ఇది వాడికివ్వు.

విజయ : ఏంటండీ ఇది?

విశ్వం : వాడ్ని ఉద్యోగంలో జాయిన్ అవ్వమని ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్. జీతం పదిహేనువేలు. వాడి జీవితం స్థిరపడుతుంది.

విజయ : మీరే ఇవ్వచ్చుగా..!

విశ్వం : నేనిస్తే ఏం జరుగుతుందో చూస్తున్నావ్‌గా.! ఎంతమంది కాళ్ళూ గడ్డాలు పట్టుకొని అడగను చెప్పు. నాకు తెలిసిన వాళ్ళలో చిట్ట చివరి వ్యక్తి ఇతను. దీన్ని కూడా ఇంతకు ముందులా చేస్తే..

విజయ : సరే ఇస్తాలెండి..! (దేవుడిదగ్గర పెడుతుంది) అది సరే.! పొద్దుననగా డెలివరీ కేసని వెళ్ళింది అమ్మాయ్.! ఈ పెళ్ళి వాళ్ళు సాయంత్రానికి వస్తానన్నారు. ఇది చూస్తే ఇంతవరకూ రాలేదు. అసలు పెళ్ళి చూపులని అమ్మాయికి చెప్పారా లేదా.!

విశ్వం : చెప్పాలేవే.!

విజయ : ఫోన్ చెయ్యండి ఎక్కడిదాకా వచ్చిందో.!

విశ్వం : (ఫోన్ చేస్తాడు.. మహాలక్ష్మి సెల్ స్విచాఫ్ అని వస్తుంది. భార్య ఆతృతగా చూస్తుంది.) ఫోన్ స్విచాఫ్ చేసిందే.! ఆపరేషన్ థియేటర్‌లో వుందేమో.! కాసేపాగి ట్రై చేద్దాం.!

విజయ : ఓసారి హాస్పిటల్‌కు చెయ్యకూడదా.!

విశ్వం : నీమాట నీదేకానీ నా మాట వినవా.!

విజయ : అదికాదండీ.! మూడు రోజుల నుండి వరుసగా ఆపరేషన్లు.! వేళాపాళాలేకుండా ఏంటీ ఉద్యోగం. అసలీ డాక్టరీ చదివించద్దో అన్నా.! మీరు వినలా..! అదీ వినలా.! ఇప్పుడు చూడండి.!

విశ్వం : అబ్బబ్బబ్బ.! మీ పుట్టింటోళ్ళంతా ఒకలా వుంటారేంటే.!

విజయ : అంటే?

విశ్వం : వాళ్ళకు తోచదు. ఇంకోళ్ళు చెప్తే వినరు.!

విజయ : నన్ననండి.! మధ్యలో మావాళ్ళ గోలెందుకు. ముందు ఫోన్ చేస్తారా లేదా.!

విశ్వం : చెయ్యక చస్తానా.! చెయ్యకపోతే చస్తాను కానీ, (ఫోన్ డైల్ చేస్తుంటాడు.) ఫోన్ మోగుతోంది. (ఉరుములు, మెరుపులు ) అదిగో వానపడేట్టుంది. పైకెళ్ళి ఆరేసిన బట్టలు తీసుకురా.!

విజయ : ఎండాకాలం వానలేంటండీ.!

విశ్వం : రోహిణీ కార్తె మొదలైందిగా..! రోళ్ళుకూడా పగులుతాయంటారు.! (విజయ డాబా మీదకెళుతుంది)హలో.. అమ్మా..! నేను డాక్టర్ మహాలక్ష్మి గారి ఫాదర్ని.. డాక్టర్గారూ..ఆ.. వెళ్ళిపోయారా.! ఎప్పుడూ.! ఎంతసేపైందమ్మా.! పదింటికే.. ఏంలేదు తల్లీ ఇంకా ఇంటికి రాలేదు..! సెల్ స్విచాఫ్లో వుంది.! సరేనమ్మా.! ఒకవేళ ఆసుపత్రికి వస్తే నేను ఫోన్ చేశానని చెప్పమ్మా.!

(విజయ ఆరేసిన బట్టలు తీసుకొని హాల్లో ఉన్న దీవాన్ కాట్మీద ఉంచి మడతలేస్తూ.. భర్తవైపు చూస్తుంది.)

అమ్మాయి హాస్పిటల్ నుండి బయల్దేరి చాలా సేపయిందట.

విజయ : మరి సెల్ స్విచాఫ్ ఎందుకు చేసిందో..!

విశ్వం : ఏంటే.! నువ్వు ప్రతిదానికీ అలా ఖంగారు పడతావ్.! సెల్ ఛార్జింగ్ అయిపోయి వుంటుందిలే.!

విజయ : ఆ వీధి చివరికెళ్ళి... చూడకూడదా.!

విశ్వం : ఏమే..! వీధి చివరిదాకా వచ్చింది ఇంటికిరాదా.! నువ్వూ నీ చాదస్తం కాకపోతే.! సరే.! నీ కొడుకుతో ఈ రోజు వాడిపెత్తనాలన్నీ వాయిదా వేసుకొని ఇంట్లోనే వుండమని చెప్పు. సాయంత్రం నా కూతురికి పెళ్ళి చూపులు.

విజయ : పోయినసారి కూడా ఇలా ఉండమన్నారు. అందరినీ పరిచయం చేసి వీడిని మాత్రం పరిచయం చెయ్యలేదు. ఎంత బాధపడ్డాడో తెలుసా.!

విశ్వం : ఏమని చెయ్యమంటావే.! విశ్వం మాస్టారి కూతురు డాక్టర్ మహాలక్ష్మి ఎంబిబిఎస్. నువ్వు విశ్వం మాస్టారి భార్యవి గృహిణి. మరి విశ్వం మాస్టారి అబ్బాయ్.. ఏం చేస్తున్నాడని అడిగితే నేనేం చెప్పను. ఎంతోమందికి ఎన్నో సలహాలిచ్చి బాగుచేసిన నేను, సొంత కొడుకుని బాగు చేసుకోలేక పోయానని చెప్పమంటావా.! చేతికి అందిరావాల్సిన వయసులోకూడా ఎందుకూ పనికిరాకుండా పోయాడని చెప్పమంటావా.! నా మంటంటేనే గిట్టదు వాడికి. పైగా నాతో మాట్లాడటానికి పౌరషమొకటి. వాడు స్థిరపడాలన్నదే నా బాధకూడా.! ఎప్పటికి అర్థం చేసుకుంటాడో.! చెప్పు వాడికి పనులు చూసుకోటానికి మాత్రమే దానికి తోడబుట్టినోడిగా ఈ రోజు ఇంట్లో పడుండమను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1474**

* * *